ప్రజాశక్తి
గురువారం 17 ఆగస్టు 2023
5
శ్రీకాకుళం

కాంట్రాక్టు అధ్యాపకుల రెన్యువల్‌కు దరఖాస్తుల స్వీకరణ

శ్రీకాకుళం : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకులను 2023-24 విద్యా సంవత్సరానికి రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని రాజమహేంద్రవరం ప్రాంతీయ విద్యా సంయుక్త సంచాలకులు తెలిపినట్లు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సూర్యచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి 31, 2023 తేదీ నాటికి ఒప్పంద అధ్యాపకులుగా పనిచేసిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. 2023-24 పనిచేయాలనుకున్న వారు ఈనెల 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు ఆయా కళాశాలల్లో దరఖాస్తులు అందించాలని సూచించారు. ఈనెల 23వ తేదీన జిల్లా సెలక్షన్ కమిటీ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, 24న అగ్రిమెంట్ ప్రక్రియ చేపట్టనున్నామని తెలిపారు.

సామూహిక ప్రవేశాలకు సిద్ధమేనా?

- వచ్చే నెలలో ఉండవచ్చంటూ ప్రచారం
- ఈనెల 31 నాటికి 35,195 ఇళ్లు పూర్తి చేయాలని నిర్దేశం
- ఇప్పటివరకు పూర్తయినవి 29,347 గృహాలు
- ఇళ్లు పూర్తవుతున్నా మౌలిక వసతుల్లో తీవ్ర వెనుకబాటు

జగనన్న కాలనీల్లో సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టాలని ప్రభుత్వం పలుమార్లు ప్రయత్నించినా నెరవేరలేదు. ఈసారి ఎలాగైనా ఆ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో గృహ ప్రవేశాలు ఉండవచ్చనే సూచాయగా అధికారులకు తెలియజేసినట్లు సమాచారం. అందుకనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఇళ్ల నిర్మాణ ప్రగతిపై జెడ్‌పిలో గృహనిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గృహనిర్మాణ శాఖ ప్రభుత్వ కార్యదర్శి దివాన్ గురువారం సమీక్షించనున్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నా కాలనీల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనలో తీవ్ర వెనుకబాటు కనిపిస్తోంది. లేఅవుట్లలో మౌలిక వసతులను కల్పించగలితే, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని అధికార యంత్రాంగం భావిస్తోంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు (ఎన్‌పిఐ) పథకంలో భాగంగా 74,811 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 35,195 ఇళ్లను ఈ నెలాఖరు నాటికి సిద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఇళ్ల నిర్మాణాలతో పాటు ఇళ్లకు విద్యుత్, తాగునీటి సరఫరా కల్పించాలని సూచించింది. ఇందులో ఇప్పటివరకు 28,935 ఇళ్లు (83.40 శాతం) పూర్తయ్యాయి. మరో 5,841 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉంది. మండలాల వారీగా ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తే, ఆమదాలవలస అర్బన్‌లో అత్యధిక నిర్మాణాలు పూర్తయ్యాయి. ఆమదాలవలస అర్బన్ ప్రాంతానికి 755 ఇళ్లను లక్ష్యంగా నిర్దేశించగా 729 ఇళ్లు (96.56 శాతం) పూర్తయ్యాయి. ఆమదాలవలస మండలంలో 862 ఇళ్లను నిర్మించాల్సి ఉండగా, ఇప్పటివరకు 815 (94.55 శాతం) గృహాలను నిర్మించారు. ఇచ్ఛాపురం అర్బన్ ప్రాంతానికి 1032 గృహాలను కేటాయించగా 863 ఇళ్లను (93.31 శాతం) నిర్మించారు. సరుబుజ్జిలి మండలానికి 732 ఇళ్లను కేటాయించగా 678 గృహాలను (92.62 శాతం) పూర్తి చేశారు. పోలాకి మండలంలో 1320 ఇళ్లను నిర్మించాల్సి ఉండగా 1222 గృహాల నిర్మాణం (92.58 శాతం) జరిగింది. లావేరు మండలానికి 1875 ఇళ్లు లక్ష్యంగా నిర్దేశించగా 1682 ఇళ్లు (89.71 శాతం) పూర్తయ్యాయి. పలాస-కాశీబుగ్గ అర్బన్ ప్రాంతంలో 1875 ఇళ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 1682 గృహాలను (88.80 శాతం) పూర్తి చేశారు. జలుమూరు మండలానికి 1,290 ఇళ్లు లక్ష్యం కాగా, 1140 ఇళ్లు (88.37 శాతం) నిర్మించారు. శ్రీకాకుళం అర్బన్ ప్రాంతంలో ఇప్పటికీ కనీసం 50 శాతం గృహాలూ పూర్తి కాలేదు. ఇక్కడ 2,968 ఇళ్లను కేటాయించగా, ఇప్పటివరకు 1474 నిర్మాణాలు (49.80 శాతం) మాత్రమే పూర్తయ్యాయి.

నౌపడ జగనన్న కాలనీలో పునాదులతో ఆగిన నిర్మాణం

లేఅవుట్లలో నామమాత్రంగా విద్యుత్ కనెక్షన్లు

జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనలోనూ వెనుకబాటు కనిపిస్తోంది. ప్రధానంగా తాగునీరు, విద్యుత్, రహదారుల పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటివరకు 28,935 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటిలో సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న వారు 23,679 మంది, జగనన్న లేఅవుట్లలో ఇళ్లు నిర్మించుకుంటున్న వారు 5,256 మంది ఉన్నారు. వీటిలో ఇప్పటివరకు 24,197 ఇళ్లకు (83.63 శాతం) విద్యుత్ సరఫరాను అందించగలిగారు. ఇందులో సొంత స్థలాల్లో నిర్మాణం చేపడుతున్న 21,820 ఇళ్లకు, లేఅవుట్లలో ఉన్న 2,377 ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లను ఇచ్చారు. లే అవుట్లలో విద్యుద్దీకరణ పనులు మందకొడిగా సాగుతున్నాయి. కవిటిలో ఐదు ఇళ్లకు, ఇచ్ఛాపురం అర్బన్‌లో ఏడు, మందసలో తొమ్మిది ఇళ్లకు మాత్రమే విద్యుత్ సరఫరా అందించగలిగారు.

తాగునీటి సౌకర్యమూ అంతంతమాత్రమే

ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు అంతంతమాత్రంగానే తాగునీటి సౌకర్యం అందించారు. జిల్లాలో 28,935 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా 23,988 ఇళ్లకు (82.90 శాతం) తాగునీటి కనెక్షన్లు ఇచ్చారు. వీటిలో లేఅవుట్లలో కేవలం 2,185 ఇళ్లకు మాత్రమే తాగునీటిని అందించగలిగారు. మిగిలిన 21,807 కనెక్షన్లు సొంతంగా ఇళ్ల నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇచ్చారు. లేఅవుట్లలో తాగునీటి సరఫరా పనులు నత్తనడకన సాగుతున్నాయి. కవిటిలో ఐదు ఇళ్లకు, మందసలో తొమ్మిది, ఆమదాలవలస అర్బన్‌లో పది ఇళ్లకు, ఇచ్ఛాపురం అర్బన్‌లో 12 ఇళ్లకు నీటి కనెక్షన్లు ఇచ్చారు.

విషాదం

కుమారుని మృతదేహం వద్ద రోదిస్తున్న ఆనంద్

- పుట్టినరోజు వేడుకలకు వచ్చి మృత్యువాత
- నాగావళిలో స్నానం చేస్తూ ఇద్దరు బాలురు మృతి
- కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం నగరం పెద్ద రెల్లివీధిలో విషాదం చోటుచేసుకుంది. విశాఖపట్నం నుంచి పుట్టినరోజు వేడుకలకు వచ్చిన ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. తన కళ్లెదుటే ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడంతో ఆ తండ్రి విలపిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టిస్తోంది. కొద్ది గంటల వరకు ఆడుతూ పాడుతూ కనిపించిన చిన్నారులు అంతలోనే విగతజీవులుగా మారడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. తల్లి జ్యోతి విలపిస్తున్న తీరు చూసిన వారికి దు:ఖం తెప్పిస్తోంది. దీంతో పెద్దరెల్లివీధి ప్రాంతంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

పెద్ద రెల్లివీధి సమీపంలో నాగావళి నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు బాలురు మృతి చెందారు. మృతి చెందిన వారిలో కార్తికేయ (11), గణేష్ గౌతమ్ (7) ఉన్నారు. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం విశాఖపట్నం ఎన్ఎడి జంక్షన్ ఉంటున్న కోన గణేష్ భార్య జ్యోతి, తన ఇద్దరు కుమారులతో కలిసి తన చిన్న మరదలు కూతురు జెస్సికా పుట్టినరోజు వేడుకలకు మూడు రోజుల కిందట శ్రీకాకుళం వచ్చారు. బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఆనంద్ తన ఇద్దరు పిల్లలతో పాటు తన ఇద్దరు మరదళ్ల పిల్లలు వర్షిత్, సంపత్‌తో కలిసి స్నానానికి వెళ్లారు. ఐదుగురూ నదిలోకి దిగి స్నానం చేస్తున్న క్రమంలో నలుగురూ నీటిలో ఆడుకుంటూ లోతు ఎక్కువ ఉన్న ప్రాంతంలోకి వెళ్లి మునిగిపోయారు. వీరిలో సంపత్‌కు ఈత రావడంతో సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు.

పిల్లలు మునిగిపోతుండడం చూసి ఆనంద్ ముగ్గురినీ రక్షించే ప్రయత్నం చేశారు. వారిలో సంపత్‌ను రక్షించగలిగాడు. తన ఇద్దరు కుమారులను కాపాడలేకపోయాడు. స్థానికులను పిలిచి మునిగిపోయిన చిన్నారులను రక్షించే ప్రయత్నం చేశారు. చిన్న కుమారుడు గణేష్ గౌతమ్ దొరకగా బయటకు తీశారు. కొనఊపిరితో ఉన్న బాలుడిని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు చెప్పారు. కొద్దిసేపటి తర్వాత కార్తికేయ కొన ఊపిరితో దొరకడంతో ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు. అయినా ప్రాణం దక్కలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విచారణ చేపడుతున్న ఎంఇఒ-2 చిన్నారావు

వైసిపి నాయకుని దౌర్జన్యం

- బిల్లులు చెల్లించలేదని హెచ్‌ఎంపై ఆగ్రహం
- విద్యార్థులను బయటకు పంపించి తరగతి గదులకు తాళాలు

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

పాఠశాల మరమ్మతు పనుల బిల్లులు చెల్లించలేదని అధికార పార్టీకి చెందిన చోటా నాయకుడు ఉగ్రరూపం ప్రదర్శించాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, తాను పనులు చేసిన తరగతి గదిలో పాఠాలు చెప్తున్న ఉపాధ్యాయులు, వింటున్న విద్యార్థులను బయటకు పంపించి మరీ గదికి తాళాలు వేసిన ఘటన టెక్కలిలో చోటుచేసుకుంది. పట్టణంలోని ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన వైసిపి నాయకుడు, వార్డు సభ్యురాలి భర్త దుప్పల శ్రీనివాస్ స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2019-20, 2020-21 సంవత్సరాల్లో మరమ్మతులు పనులు చేశారు. ఇందుకు సంబంధించిన సుమారు రూ.1.43 లక్షల బిల్లులు చెల్లించాలని పాఠశాల సిబ్బందిపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ పాఠశాలలో గతంలో ప్రధానోపాధ్యాయులుగా చేసిన వారు బదిలీ కావడంతో, ఇటీవల ఆ స్థానంలో కె.విజయలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాస్ బుధవారం పాఠశాలకు వెళ్లి తనకు రావాల్సిన బిల్లులు చెల్లించాలని హెచ్‌ఎంను కోరారు. తాను ఇటీవలే బాధ్యతలు చేపట్టానని, పనుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాక వారి సూచనల మేరకు చర్యలు తీసుకోగలనని చెప్పారు. దీంతో ఆయన కోపం నషాళాన్ని తాకింది. బిల్లు చెల్లించాలంటే వాళ్లకు చెప్పాలి, వీళ్లకు చెప్పాలి అంటారేంటి అని ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు ఎలా రాబట్టుకోవాలో తనకు తెలుసునని ఆవేశంతో ఊగిపోతూ తాను మరమ్మతు పనులు చేపట్టిన రెండు తరగతి గదుల్లోకి వెళ్లి పాఠాలను బోధిస్తున్న ఉపాధ్యాయులు ఎం.శ్రీరామ్, బి.హేమలతను, విద్యార్థులను బలవంతంగా బయటకు పంపించారు. అనంతరం పాఠశాల గదులకు తాళం వేసి వెళ్లిపోయారు. దీనిపై ప్రశ్నించిన హెచ్‌ఎంపై దురుసుగా ప్రవర్తించారు. విషయాన్ని హెచ్‌ఎం విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎంఇఒ-2 డి.చిన్నారావు పాఠశాలలో విచారణ చేపట్టారు. జరిగిన విషయాలను హెచ్‌ఎం, పాఠశాల సిబ్బందిని, స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

నేరాల నివారణకు పటిష్ట చర్యలు

మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నేరాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్‌పి జి.ఆర్ రాధిక ఆదేశించారు. టెక్కలి పోలీస్ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో జూలై నెల నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ రాత్రివేళలో గస్తీని మరింత పటిష్టం చేసి నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. వ్యక్తుల అదృశ్యం కేసులను తీవ్రంగా పరిగణించి దర్యాప్తు చేపట్టాలన్నారు. దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసుల్లో పెండింగ్‌లో ఉన్న అరెస్టులను వెంటనే చేపట్టి, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి కేసులో చేపట్టిన దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎఎస్‌పిలు టి.పి విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి, డిఎస్‌పి డి.బాలచంద్రారెడ్డి, సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రైల్వే, సివిల్ పోలీసులు సమన్వయంతోనే రైళ్లు, రైల్వేస్టేషన్‌లో నేరాలను నియంత్రించవచ్చని ఎస్‌పి రాధిక రైల్వే అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రైళ్లు, రైల్వేస్టేషన్‌లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రైలులో, రైల్వే ఫ్లాట్‌ఫామ్‌లు, రైల్వేస్టేషన్ ఆవరణలో నేరాల నియంత్రణకు గస్తీలు మరింత పెంచాలని సూచించారు. నేరాల నియంత్రణకు రెండు బృందాలుగా బీట్ తిరిగేందుకు సిబ్బందిని కేటాయిస్తామన్నారు. సమావేశంలో ఎఎస్‌పి టి.పి విఠలేశ్వర్, డిఎస్‌పిలు వై.శృతి, ఎస్.బాలరాజు, ఎస్‌బి సిఐ లక్ష్మణమూర్తి, ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.కె సమాల్, జిఆర్‌పి ఎస్ఐలు శ్రీనివాస్, షరీఫ్ పాల్గొన్నారు.

1108 జిఒను రద్దు చేయాలి

నౌపడ : బతుకులను బుగ్గిపాలు చేసే కాకరాపల్లి ఈస్ట్‌కోస్ట్ థర్మల్ పవర్‌ప్లాంట్ జిఒ 1108ను రద్దు చేయాలని రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిఒ రద్దు కోరుతూ సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర కూడలిలో చేపట్టిన రిలే దీక్షలకు 13 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శిబిరం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 2010 నుంచి మత్స్యకారులు అలుపెరగని పోరాటం చేస్తూ కొనసాగిస్తున్న ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్లాంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా పనిచేసిన ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న నాయకులు నేడు అధికారంలో ఉన్నారని, దీనిపై వారు సమాధానం చెప్పాలన్నారు. ఉద్యమ సమయంలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు అమరులయ్యారని తెలిపారు. ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, మత్స్యకారుల భూములు తిరిగి వాళ్లకే అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎన్.వెంకటరావు, థర్మల్ వ్యతిరేక పోరాట నాయకులు మండపాక నరసింగరావు, సూరాడ రాజారావు, కోత శంకర్ ప్రసాద్, పరపటి రాజారావు, హన్నురావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సమస్యల పరిష్కారం ఇఆర్‌ఒలదే

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఓటర్ల జాబితాలోని సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఇఆర్‌ఒలదేనని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ లాఠకర్ అన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే ముందుగా ఇఆర్‌ఒల దృష్టికి తీసుకెళ్లాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఇంటింటి ఓటర్ల సర్వేపై పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 18,06,841 మంది ఓటర్లకు గానూ గత నెల 21 నుంచి నిర్వహించిన ఇంటింటి సర్వేలో ఇప్పటివరకు 12,53,399 మంది ఓటర్లను గుర్తించి 69 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. సర్వేను పూర్తి చేసేందుకు ఇంకా ఆరు రోజుల గడువు ఉన్నందున మిగిలిన సర్వేను త్వరగా పూర్తి చేయాలని బిఎల్‌ఒలను ఆదేశించామన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు కొత్త ఓటర్లుగా 26,137 దరఖాస్తు చేసుకోగా 11,682 మంది పూర్తి కాగా, మిగిలినవి పరిశీలించాల్సి ఉందన్నారు. తొలగింపుల కోసం 15,293 మంది దరఖాస్తులు రాగా, అందులో 10,948 పూర్తి చేశామని, మిగిలినవి పరిశీలించాల్సి ఉందన్నారు. సవరణల కోసం 63,823 దరఖాస్తులు అందాయని, వాటిలో 19,666 పూర్తి కాగా, మిగిలినవి పరిశీలనలో ఉన్నట్లు వివరించారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా ఓటర్లను తొలగిస్తే అటువంటి అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.మురళీకృష్ణ, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

డిగ్రీ విద్యార్థులు ఇంటర్న్‌షిప్ చేసుకునేందుకు తక్షణమే అవకాశం కల్పించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ శాఖాధిపతులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కేటాయింపుపై బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాజేంద్రప్రసాద్‌తో కలిసి కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ప్రస్తుతం 6,352 మంది విద్యార్థులను 24 శాఖలకు కేటాయించినట్లు చెప్పారు. ఇందులో 2,433 మంది సచివాలయాలకు, 2,206 మందికి విద్యాశాఖలో, 556 మందికి వైద్యారోగ్యశాఖకు అత్యధికంగా కేటాయించినట్లు చెప్పారు. మిగిలిన శాఖలకు తక్కువగా ఉన్నారని, వీరందరికీ గతంలో మాదిరిగానే ప్రొసీడింగ్స్ ఇచ్చి, ఆయా అధికారులకు సమాచారాన్ని అందజేయాలన్నారు. ఇంటర్న్‌షిప్ ఈనెల 18 నుంచి ప్రారంభం కావాలని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

కేసుల రాజీతో తక్షణ సాయం

శ్రీకాకుళం : జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ కావడం ద్వారా తక్షణ సహాయం అందుతుందని జిల్లా జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. వచ్చే నెల 9వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల రాజీపై ఇన్సూరెన్స్ అధికారులు, మోటార్ వెహికల్ కేసుల పిటిషనర్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్‌తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటారు వాహన ప్రమాదాల్లో గాయపడిన, మృతి చెందిన వారి కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ కావడం ద్వారా తక్షణ సహాయం అందుతుందన్నారు. సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, మోటార్ ప్రమాద కేసుల పిటిషనర్ అడ్వకేట్స్ ఎల్.గోవిందరాజులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సిల్ మంచు జనార్థనరావు, పొన్నాడ వెంకటరమణారావు, ఎన్.వి శేషగిరిరావు, ఎస్.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AMADALAVALASA O.S.72/2022

Between: **A.P. Grameena Vikas Bank, Akkulapeta Branch, Rep. by its Branch Manager.** --Plaintiff
And : **Boddepalli Swetha** --Defendant

NOTICE

To,
Boddepalli Swetha, W/o. Prasada Rao, aged 40 years, Cultivation, R/at Door No.3-79, Loddalapeta (V), Belamam Post, Amadalavalasa Mandal, Srikakulam District.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the same is stands posted to **18.09.2023 at 10.30 A.M.** for yours' appearance. On that day you shall personally or through an Advocate attend before the above named Hon'ble Junior Civil Judge court, Amadalavalasa, failing which the matter will be heard and determined in yours' absence ex-parte as per law.

By Court Order

Ch. Satyanarayana
Advocate for Plaintiff,
Amadalavalasa,
Cell No.9848098139.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AMADALAVALASA O.S.11/2023

Between: **A.P. Grameena Vikas Bank, Kollivalasa Branch, Rep. by its Branch Manager.** --Plaintiff
And: **Illipilli Lakshmi (Died) & others.** --Defendants

To, **D-2. Illipilli Sairam,** S/o. Late Yerram Naidu, aged 44 years, R/o. Cheedivalasa (V), Burja Mandal, Srikakulam Dt.
D-3. Illipilli Saikrishna, S/o. Late Yerram Naidu, aged 42 years, --rest -do--

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the same is stands posted to **30.08.2023 at 10.30 A.M.** for yours' appearance. On that day you shall personally or through an Advocate attend before the above named Hon'ble Junior Civil Judge court, Amadalavalasa, failing which the matter will be heard and determined in your absence ex-parte as per law.

By Court Order

Ch. Satyanarayana
Advocate for Plaintiff,
Amadalavalasa,
Cell No.9848098139.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT TEKKALI. S.O.P. 6/2023

Between:
1. Chiguruvalasa Govinda Rajulu, S/o late Ganapathi Rao, Hindu, aged 28 years, residing at H.No. 2-17, Mangala Veedhi, Runku Hanumnthupuram, Santhabommali Mandalam, Srikakulam District.
2. Chiguruvalasa Lalitha, D/o late Ganapathi Rao, Hindu, aged 24 years, --rest do--
3. Chiguruvalasa Aruna, D/o late Ganapathi Rao, Hindu, aged 20 years, --rest do--

...Petitioners
And: **Nil** ...Respondent

పై నెంబరు గల పిటిషన్ లో పిటిషనర్స్ సక్షన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటీషన్‌లో ఎవరికైన ఎట్టి అభ్యంతరములున్నచో **తే॥01-09-2023 ఉ॥ 10: 30 ని॥ లకు** పైన తెలిపిన కోర్టు యందు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలియజేయవలెను . లేనియడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

బరాటం. హరినారాయణ
ఎం.వి. కామేశ్వరరావు
అడ్వకేట్స్, శ్రీకాకుళం.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM I.P. 15 /2023

Between: **Shaik Amit** -Petitioner.
And: **Korada Ranjith Kumar & 22 others** --Respondents.

To,
Respondents :
R-1. Korada Ranjith Kumar, S/o Ananda Rao (Late), aged about 38 years, Hindu, Business, Resident of, 4th Line, Beside Sarayu Nivas, P.N Colony, Srikakulam town and mandalam and Srikakulam District. Ph No: 9985296937,
R-2. Menda Chandra Sekhar, S/o Akkanna, aged about 43 years, Hindu, Business, Resident of Plot No :13, Ayyappa Developers, Beside Sarada Hitec city Vuda Layout, Thotapalem Rd, Gujarathipeta, Hayathnagar Po. Srikakulam town and Mandalam and Srikakulam District. Ph: 8074882389.
R-3. Loddi Appayamma, W/o Akkanna, aged about 63 years, Hindu, Business, Resident of Plot No :13, Ayyappa Developers, Beside Sarada Hitec city Vuda Layout, Thotapalem Rd, Gujarathipeta, Hayathnagar Po. Srikakulam town and Mandalam and Srikakulam District. Ph: 8555074105.
R-4. Potnuru Vasu, S/o Mohan Rao, aged about 50 years, Hindu, Business, Resident at Alankar Panshop, Behind 2 town Police Station, Srikakulam town and Mandalam and Srikakulam District. Ph : 8686283935.
R-5. Kalivarapu Chandra Sekhar, S/o Mahesh, aged about 42 years, Hindu, Business, Resident at Prestige Showroom, Palakonda Rd, Srikakulam town and Mandalam and Srikakulam District. Ph: 9703257947.
R-6. Karri Lakshman Reddy, S/o Neelakantam, aged about 37 years, Hindu, Business, Resident at Rajiv Gruhakalpa, Near Collector Office, 80 feet Road, Srikakulam Mandalam, Srikakulam district. Ph: 996455134.
R-7. Potnuru Ravi Kumar, S/o Ramesh, aged about 45 years, Hindu, Business, Resident at Near Bharath Petrol Bunk, Opp Old Navabharath, Gujarathipeta P.O,Srikakulam town and Mandalam and Srikakulam District. Ph: 9989561767.
R-8. Dhuba Srinivasa Rao, S/o Krishna Rao, aged about 42, Hindu, Business, Resident at Near Lord Siva Temple, Darmavaram Village, Etcherla Mandalam and Srikakulam District. Ph:9666633201.
R-9. Shaik Jilani, S/o Shaik Abbudula, aged about 43 years, Muslim, resident at Door No: 9-44-4, Kummari Veedhi, Nehru bomma center, Kothapeta, Vijayawada, Krishna Dist. Pin :520001. Ph: 9494760187.
R-10. Shaik Jainabee, W/o Shaik Noor Saheb (Late), aged 60Yrs about 35 years, Muslim, House Wife, 2nd Line P.N Colony, Back Side Vinayaka Temple, Srikakulam town and Mandalam and Srikakulam District, Pin:532001. Ph: 9866047311.
R-11. Singuru Chaitanya, S/o Vekatesh, C/o Singuru Dental Clinic, aged about 42 years, Hindu, Doctor, Beside Airtel Showroom, Saraswathi Theatre Road, Gonti Veedhi, Srikakulam town and Mandalam and Srikakulam District. Ph:9848811063.
R-12. Mohammed Rafi, S/o Babasaheb (Late), aged about 38 years, Business, Muslim, Resident at Burma Colony, Near PHC, Srikakulam Mandalam, Srikakulam district. Ph: 9133666786.
R-13. Korada Venkat Rao, S/o Raja Rao, aged about 45 years, Hindu, Business, Resident at Near Vijaya Ganapathi Temple, Nanubala Street, Srikakulam town and Mandalam and Srikakulam District. Ph: 9866448961.
R-14. Kellavalasa Tirupathi Rao, S/o Nageswara Rao, aged about 45 years, Hindu, Business, Neelamma Colony, Thotapalem Rd, Gujarathipeta P.O, Srikakulam town and Mandalam and Srikakulam District. Ph:9492416388.
R-15. Sobha Mehatho, W/o Ajith Mehatho, Aged about 58Years, Hindu, House hold duties, Resident near Flyover, Kotha Road Jn, Srikakulam Mandalam, Srikakulam district. Ph: 8247565080.
R-16. Vandana Nirmala, W/o Babu Rao Late, aged about 60 years, Hindu, House hold duties, Resident near Flyover, Kotha Road Jn, Srikakulam Mandalam, Srikakulam district. Ph: 9441159170.
R-17. Sontayana Raju, S/o Rama rao, aged about 52 years, Hindu, Business, Fareed Peta, Navabarath Jn, Etcherla Mandalam and Srikakulam District. Ph: 8247834581.
R-18. Darapu Ravi Shankar Reddy, S/o Asirinaidu, aged about 39 years, Hindu, Business, Darapuvani Village, Koyyam Road, Etcherla Mandlam, Srikakulam district. Ph:9346132763.
R-19. Potnuru Srinivasa Rao, S/o Krishna rao, aged about 52 years, Hindu, Business, C/o Keerthi Sri Tiles, Opp Medicover Hospital, Near Simhadwaram, Srikakulam town and Mandalam and Srikakulam District. Ph: 9494588117.
R-20. Komara Siva Kumar, S/o Venkata rao aged about 42 years, Hindu, Business, resident near Kinnera Theatre, HDFC ATM Upstairs, Zilla parishad Rd, Srikakulam town and Mandalam and Srikakulam District. Ph: 9989768555.
R-21. Neduru Eswar Kumar, S/o Latchumu, aged about 43 years, Hindu, Business, Resident near New central school, Zero Line, P.N Colony, Srikakulam Mandalam, Srikakulam district. Ph: 9866396143.
R-22. K Suresh Kumar, S/o Tarakeswara rao, aged about 42 years, Hindu, Business, resident at Jaalari Veedhi, Palakonda Road, Srikakulam town and Mandalam and Srikakulam District, Ph: 9949191967.
R-23. Shaik Kaseem, S/o Shaik Asan, aged about 39 years, Muslim, Business, Resident at Haythinagaram, Gujarathipeta P.O, Srikakulam Mandalam, Srikakulam district. Ph: 9704497826.

Take notice that the insolvency petition filed by the above named petitioner is posted for hearing at **10.30 AM., on 06-09-2023** before the Honourable Senior Civil Judge Court, Srikakulam, and if you wasn't to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause matter will be decided in your absence and expert.

G. SRI KRISHNA PRASAD
AMPOLU RAMBABU
ADVOCATES, SRIKAKULAM,
Cell: 7893450188.

మరిన్ని వార్తల కోసం
epaper.prajasakti.com

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

జీడి మద్దతు ధరకు సంతకాల సేకరణ

ప్రజాశక్తి- కవిటి

80 కేజీల జీడి పిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర కల్పించాలని, జీడి పిక్కలను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లక్ష సంతకాల సేకరణలో భాగంగా మండలంలోని ప్రగడపుట్టుగ, జల్లుపుట్టుగ, బైరిపురం, డి.జి.పుట్టుగ, నెలవంక తదితర గ్రామాల్లో జీడి రైతుల వద్ద బుధవారం సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దయనీయ పరిస్థితిలో ఉన్న జీడి రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో రైతు ప్రతినిధులు సంగారెడ్డి లక్ష్మీనారాయణ, దున్న హేమయ్య, కుత్తుం వినోద్, కోనేరు గురయ్య, తెప్పల రాజు, తెప్పల తాతారావు, జుత్తు పోలయ్య, జుత్తు సంతోష్, కుసుంపురం రైతు ప్రతినిధి సింధిరా లోకేశ్వరరావు, ఎపిఎ అధ్యక్షుడు బల్లెడ జయప్రకాష్, ఉపాధ్యక్షుడు బొర్ర కీర్తిరావు, మాజీ సర్పంచ్ బంగ్ల మధు, పాండవ శేఖర్, రైతులు ఆరంగి కృష్ణారావు, బెందాళం సురేష్ పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

'మణిపూర్' నిందితులను శిక్షించాలి

పలాస : మణిపూర్ రాష్ట్రంలో మారణకాండకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనను ప్రజాతంత్ర మేధావులు ఖండించాలని పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు వత్తిరి దానేష్ అన్నారు. మండలంలోని బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద మణిపూర్‌లో జరుగుతున్న విధ్వంసాలు, హింసలపై పౌరహక్కుల సంఘం, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు బుధవారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలపై కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడం దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజనలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మణిపూర్ ఘటనపై బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్‌బిరేన్ సింగ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రజల జీవించే హక్కుకు ఏర్పడుతున్న ఆటంకాలను వివరించారు. ఆ సంఘం జిల్లా బాధ్యులు కృష్ణపూర్ణచంద్రరావు, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు సాలిన వీరాస్వామి, వైకుంఠరావు, లక్ష్మణులు మాట్లాడారు. కార్యక్రమంలో భీమారావు, లక్ష్మణ్, బాలరాజు, ధనరాజులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఆమదాలవలస : ఈ నెల 18న విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్తారు బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తరోడ్డు ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు, తీగలు మారుస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆమదాలవలస రూరల్, సెక్షన్, రాగోలు సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తరోడ్డు, గోపీనగరం, తోటాడ, అక్కివరం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ స్థలం కబ్జా

ప్రజాశక్తి - పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వపరంగా ఉన్న స్థలాలు, భూములు, కాలువలు, చెరువులకు రక్షణ లేకుండాపోతోంది. ఎక్కడికక్కడ ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నా రెవెన్యూ యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.4 కోట్లు విలువైన స్థలం కబ్జా వెనుక అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతా స్వతంత్ర సంబరాల్లో మునిగి తేలుతుంటే ఎన్నో ఏళ్ల నుంచి గొడవలో ఉన్న స్థలంపై కన్నేసిన ఓ నాయకులు రూ.4 కోట్ల విలువైన భూమిని స్వాధీనం చేసుకునేందుకు చదును చేయడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.

ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న కాలువ స్థలాన్ని 1983లో నిచ్చెర్ల అప్పలస్వామి వద్ద మల్లా సూర్యనారాయణ గుప్తా కొనుగోలు చేశారు. 1985లో కొంచాడ విశ్వనాథం, నర్సింహమూర్తిలకు పక్క జిరాయితీ సర్వే నంబరుతో గతంలో అమ్మకాలు చేపట్టారు. ఈ స్థలం ఖాళీగా ఉండడంతో ఇదే స్థలంపై తిమడాన కృష్ణ, ఇప్పిలి సింహాచలంలు ఒకరి తరువాత ఒకరు పట్టాలు చేసుకొని ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. ఇప్పిలి సింహాచలం పలాసకు చెందిన సినిమాహాలు యజమాని సహకారంతో అప్పట్లో పునాదులు వేశారు. దీనిని గుర్తించిన తీయడాన కృష్ణ, కొంచాడ సోదరులు ఆ స్థలం తనదేనని కోర్టును ఆశ్రయించారు. కాలగమనంలో వారిద్దరూ మృతి చెందారు. కోర్టు కొంచాడ విశ్వనాథం, నర్సింహమూర్తిలకు డిక్రీ ఇచ్చినట్లు సమాచారం. కాగా, ఎవరి పేరున కూడా రెవెన్యూ రికార్డుల్లో పట్టాలు ఇచ్చినట్లు నమోదు కాలేదని రెవెన్యూ సిబ్బంది తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ స్థలాన్ని ఎలాగైనా వశం చేసుకొని విక్రయించేందుకుచోటా నాయకులు ప్రణాళికలు వేశారు.

గతంలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన కాటంనేని భాస్కర్ హయాంలో ఈ భూమిని దక్కించేందుకు పై ఇద్దరు వ్యక్తులు స్వంతంగా పట్టాలు సృష్టించుకొని ఆక్రమించే యత్నం చేశారు. దీనిపై ఆయనే స్వయంగా రంగంలోకి దిగి ప్రభుత్వ భూమిని కాపాడారు. ప్రభుత్వ, ప్రయివేటు స్థలాలు కనిపించినా ఇక్కడ అమ్మకందారులు కొంతమంది తమవేనంటు పట్టాలు సృష్టించుకోవడం, ప్రభుత్వ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకోవడం, పక్కాగా పొరుగు నంబరు వేసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకోవడం సర్వసాధారణమైపోయింది. సెంటు భూమి ఉన్నా పక్కాగా చేసుకోకపోతే ఇక్కడ మాయం అవడం ఖాయమని పట్టణ ప్రజల్లో ఆందోళన ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ కాలువ భూమిగా ఉన్న ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో 12 సెంట్లు వరకూ ప్రభుత్వ భూమి ఉంది. వివాదాల కారణంగా ఎన్నో ఏళ్లు నుంచి దీన్ని ఎవరూ ముట్టుకోవడం లేదు. కానీ, ఆ... నలుగురు మాత్రం దీనిపై పట్టువిడని విక్రమార్కునిగా విడవకుండా కాలువ స్థలాన్ని విక్రయించేందుకు చదును చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇదే విషయంపై తహాశీల్దార్ ఎల్.మధుసూదనరావుకు వివరణ కోరగా, తమ సిబ్బందిని పంపించి కాలువ ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

చదును చేసిన స్థలం

సెంటర్ లైటింగ్‌కు కౌన్సిల్ తీర్మానం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన బుధవారం కౌన్సెల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి కౌన్సెల్ చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి టైడ్ గ్రాంట్ రూ.48 లక్షలు ఖర్చు చేయడానికి కౌన్సెల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అదే విధంగా కుక్కల నియంత్రణకు సాధారణ నిధులు రూ.లక్ష వెచ్చిందేందుకు నిర్ణయించారు. వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి మాట్లాడుతూ కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవడం హర్షణీయమని అన్నారు. మొదటి సారిగా గత కౌన్సెల్ సమావేశంలో ప్రస్తావించిన అంశం ఈ సమావేశంలో నిధులు కేటాయించడం అభినందనీయమని అన్నారు. వైస్ చైర్‌పర్సన్ భారతీ దివ్య మాట్లాడుతూ కుక్కలతో పాటు కోతులు బెడద కూడా ఎక్కువగా ఉందని, వీటి నియంత్రణపై దృష్టిసారించాలని సూచించారు. షాపింగ్ కాంప్లెక్స్ పున్ణనిర్మాణం చేపట్టే ముందు వ్యాపారస్తుల ఉపాధికి గండి కొట్టకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని టిడిపి వార్డు కౌన్సిలర్ ఆసీ లీలారాణి కోరారు. దీనిపై కమిషనర్ రమేష్ సమాధానం ఇస్తూ ఇప్పట్లో నిర్మాణము జరగదని అన్నారు. అన్ని రకాల ఆమోదాలు పూర్తయిన తరువాతే మార్కెట్‌లో, బస్టాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్‌లో కొత్త నిర్మాణం చేపడతామని అన్నారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

భరతనాట్యంలో సుదీష్ణకు ప్రథమ స్థానం

పలాస: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నేషనల్ భరతనాట్యం డాన్స్ పోటీలు జరిగాయి. అందులో భాగంగా మండలంలోని బొడ్డపాడుకు చెందిన జెస్సి ఈవెంట్స్ కళాకారిణి సుదీష్ణ పోటీలో పాల్గొని ప్రథమ స్థానం సాధించింది. ఆమెకు అవార్డు అందజేశారు. ఆమె ప్రథమ స్థానంలో నిలిచినందుకు జెస్సి ఈవెంట్స్ అధినేత కిక్కర ఢిల్లీరావు, తామడ క్రాంతి అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకున్న సుదీష్ణ

బకాయిదారుల ఆస్తుల జప్తు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

వజ్రపుకొత్తూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నుంచి రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తున్నట్లు డిక్రీ హోల్డర్ సిఇఒ జగదీష్ తెలిపారు. మండలంలోని రెయ్యిపాడు, రిట్టపాడు, బట్టుపాడు, కొండవూరు గ్రామాలకు చెందిన నలుగురు రైతుల భూములను బుధవారం జప్తు చేసి జెండాలు పాతినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ భూములపై మార్టిగేజ్ రుణాలు తీసుకున్న నలుగురు రైతులు సుమారు రూ.24 లక్షల వరకు బకాయి పడ్డారని తెలిపారు. పలుమార్లు నోటీసు ఇచ్చినా రైతులు స్పందించలేదని అన్నారు. త్వరలోనే ఈ భూములకు వేలం పాట నిర్వహిస్తామని చెప్పారు. ఆయనతో పాటు సేల్స్ ఆఫీసర్ టి.ఎర్రయ్య, మేనేజర్ డి.కృష్ణారావు, నోడల్ ఆఫీసర్ సునీల్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొలంలో జెండా పాతుతున్న అధికారులు

ఓటరు జాబితా ట్యాంపరింగ్

ఓటరు జాబితాను చూపిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని గోకర్ణపల్లి పంచాయతీ ఓటరు లిస్టును వైసిపి నాయకుల ఒత్తిడి మేరకు పంచాయతీ అధికారులు ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని, దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని టిడిపి మండల అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, గోకర్ణపల్లి మాజీ ఎంపిటిసి, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగనాయకులు డిమాండ్ చేశారు. పొందూరు మండల కేంద్రంలో బుధవారం విలేకరులకు ఓటరు లిస్టును చూపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2వ వార్డుకు ఉప ఎన్నిక ఈ నెల 19న నిర్వహించనున్న నేపథ్యంలో ఎలాగైనా గెలుపొందాలనే ఉద్దేశంతో ఓటరు లిస్టు ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. పంచాయతీ సర్పంచ్, వైసిపి నాయకులు ఒత్తిడి మేరకు ఇతర వార్డుల్లోని తమ అనుకూలమైన వారిని 2వ వార్డులో ఓటర్లుగా చేర్పించి ఓటర్ లిస్టును రూపొందించారని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఉన్న ఓటరు లిస్టుకు, పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఓటరు లిస్టుకు ఉన్న తేడాను కలెక్టర్ విచారణ చేపట్టాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు శంకర్‌భాస్కరరావు, బాడాన శేషగిరినాయుడు, అనకాపల్లి రంగా, కొంచాడ అప్పలనాయుడు, పైడి రామారావు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న అమర్నాథ్

కొల్లివలస రేషన్ డిపో తనిఖీ

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని కొల్లివలస రేషన్ డిపోను ఆమదాలవలస సిఎస్‌డిటి దువ్వాడ అమర్నాథ్ బుధవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ తనిఖీలో 13 క్వింటాళ్ల బియ్యం ఉండాల్సి ఉండగా.. రెండు క్వింటాళ్ల బియ్యం మాత్రమే నిల్వ ఉన్నాయని తనిఖీలో తేలిందని తెలిపారు. మిగతా 11 క్వింటాళ్ల బియ్యం గల్లంతయ్యాయని రుజువైందన్నారు. డీలర్ పొట్నూరు వెంకటేష్‌పై కేసు నమోదు చేసి జాయింట్ కలెక్టర్‌కు నివేదిక పంపిస్తామని తెలిపారు. కార్డుదారులకు ఇబ్బంది కలగకుండా పక్క డిపోలో నిల్వ ఉన్న బియ్యం తీసుకొని వెంటనే పంపిణీ చేయాలని విఆర్‌ఒ ధనలక్ష్మికి బాధ్యతల అప్పగించారు. తనిఖీలో సర్పంచ్ జీడి వేణు, సిబ్బంది ఉన్నారు.

రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపిడిఒ హరిహరరావు

వైద్యులపై ఎంపిడిఒ ఆగ్రహం

పొందూరు: పొందూరు ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని ఎంపిడిఒ సీపాన హరహరరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆస్పత్రికి వెళ్లిన ఆయనకు అక్కడ ఇద్దరు వైద్యులు మాత్రమే విధులు నిర్వహిస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతమంది ఎన్ని విధాలుగా హెచ్చరించినా వైద్యులు, సిబ్బంది తీరు మారడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో ఏడుగురు వైద్యులు ఉండాల్సి ఉండగా, కేవలం ఇద్దరు మాత్రమే ఉండడమేమిటని ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

దర్శించుకుంటున్న కృష్ణారెడ్డి

శ్రీముఖలింగేశ్వరుని సందర్శన

జలుమూరు: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వర స్వామిని ఇంజినీరింగ్ చీఫ్ (సిఎన్‌సి) కె.వి.కృష్ణారెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు దేవాదాయ సిబ్బంది, అర్చకులు పూర్ణ కలశం తో ఆహ్వానించారు. అనంతరం ఆలయ శిఖర దర్శనం చేసుకున్నారు. ఆలయానికి ఉత్తర దిక్కున ఉన్న వారాహి అమ్మవారిని దర్శించారు. ఆలయ గోడలపై ఉన్న శిల్పసంపదని చూసి మంత్రముగ్ధులయ్యారు. ఆయనతోపాటు చీఫ్ ఇంజినీర్ సంజీవరెడ్డి, శ్రీకాకుళం, విజయనగరం ఎస్ఇలు టి.ఎస్.ప్రసాద్, బి.ఉమాశంకర్, ఇఇ జాన్ బెనహర్, క్వాలిటీ కంట్రోల్ డిఇ ఎస్.రామకృష్ణ, డిఇ జె.సుదర్శనరావు, ఎఇ ఆర్.చైతన్యకుమార్, దేవదాయశాఖ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న డైరెక్టర్ నాగేశ్వరరావు

'ఐతమ్' విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ రెండో ఏడాది సివిల్ ఇంజినీరింగ్ కోర్సు చదువుతున్న 162 మంది విద్యార్థులకు ఆరు రోజుల పాటు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా సిఎంఎస్ ఎక్సెన్స్ సెంటర్‌లో 'బిల్డింగ్రాఫ్టింగ్ యూజింగ్ ఆటో కాడ్' అనే అంశంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడారు. స్టడీ ఆఫ్ ఆర్కిటెక్చరల్ ప్లాంట్స్, ఇంట్రడక్షన్ టు ఆర్కిటెక్చరల్ సాఫ్ట్వేర్ లైక్ ఆటో కాడ్ అండ్రివిట్, వేరియస్ డ్రాఫ్టింగ్ టూల్స్ అండ్ కమాండ్స్ రిలేటెడ్ టు డ్రాఫ్టింగ్ ఆర్కిటెక్చరల్ ప్లాంట్స్, డ్రాఫ్టింగ్ ఆఫ్ ప్లాన్, సెక్షన్ అండ్ ఎలివేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్స్' అనే అంశాలపై శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు అదనపు నైపుణ్యతలు వృద్ధి చెందుతాయని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్ఐడి డాక్టర్ పి.దినకర్, ఎపిఎస్ఎసి స్పాక్ డాక్టర్ వి.అశోక్‌కుమార్, సివిల్ కో-ఆర్డినేటర్ బి.షణ్ముఖరావు, సిఎంఎస్ సెక్షన్ కో-ఆర్డినేటర్ కె.బి.అనుష తరగతులను పర్యవేక్షించారు.

ఓటరు సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇంటింటా ఓటరు జాబితా సర్వే ప్రక్రియ ఇప్పటి వరకు 85 శాతం పూర్తయిందని, మిగతా సర్వే ఈ నెల 21లోగా పూర్తి చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుమబాల బిఎల్‌ఒలకు ఆదేశించారు. తహాశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎల్‌ఒల ద్వారా సర్వే చేపట్టగా, ఇప్పటి వరకు ఫారం 6-473, ఫారం 7-87, ఫారం 8-246, వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులపై ఎటువంటి అభ్యంతరాలు లేవని ఏకగ్రీవంగా తీర్మానించామని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కూ ఒక బిఎల్‌ఒను నియమించుకోవాలన్నారు. బిఎల్‌ఒలు చేపడుతున్న ఇంటింటా సర్వేపై పురోగతి, ఎటువంటి అపోహాలు ఉన్నా తెలియజేయాలన్నారు. 18 ఏళ్ల నిండిన యువతీ యువకులను ఓటరుగా చేర్పించాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన సర్వేలో 4 ఇంతవరకు చేర్పులపై, మార్పులపై ఎటువంటి అభ్యంతరాలు లేవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎన్నికల డిటి శ్రీహరి, డిటి గురుప్రసాద్, టిడిపి నాయకులు నాయకులు కాళ ధర్మారావు, లీలారాణి, కాళ్ల దిలీప్, కాళ్ల జయదేవ్, బిజెపి నాయకులు బుద్ధాల నిర్మలారెడ్డి, వైసిపి నాయకులు సుగు ప్రేంకుమర్, ప్రకాశరావు పట్నాయక్ పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న సుమబాల

అందుబాటులో ఎల్‌జి ఎలక్ట్రానిక్ పరికరాలు

ప్రారంభిస్తున్న కృష్ణాజీ

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో కాశీబుగ్గ మహేశ్వరమ్మ ఆలయం సమీపంలో గల నేషనల్ ఎలక్ట్రానిక్ సంస్థ కార్యాలయంలో ఎల్‌జి ఆధునిక వస్తువుల విక్రయ కేంద్రాన్ని ఆ సంస్థ వ్యాపార ప్రతినిధి కృష్ణాజీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని ప్రధాన నగరాల్లో ఉండే విధంగా కాశీబుగ్గ నేషనల్ ఎలక్ట్రానిక్ షో రూమ్‌లో ఎల్‌జి ఉత్పత్తుల అమ్మకాలను పెట్టామని తెలిపారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో ఎల్‌జి వస్తువులు ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఓ లెడ్ వంటి టివిలు అమ్మకానికి పెట్టామని, వీటి ధర రూ.2 లక్షల వరకు ఉంటుందని అన్నారు. ఎపిలో విశాఖపట్నం వరకు మాత్రమే ఇటువంటి టివి అమ్మకాలు జరిగేవని, కాశీబుగ్గలో ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎల్‌జి బ్రాంచి మేనేజర్ యుగంధర్, నేషనల్ ఆడియో వీడియో సెంటర్ యజమానులు బోయిన జగన్నాథరావు, బోయిన శ్రీనివాసరావు, మల్లా కాంతారావు, మల్లా రామేశ్వరం, ఎల్‌ఐసి డవలప్‌మెంట్ అధికారి ఐసయ్యలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న నటరాజ్, శోభారాణి

పొందూరు: మండలంలోని పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు అందించిన అత్యుత్తమ సేవలను ప్రభుత్వం గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులను ప్రదానం చేసింది. ఈ అవార్డులను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ చేతులు మీదుగా ఆయా ఉద్యోగులకు ప్రదానం చేశారు. మండలంలోని ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేసిన తలచింతల నటరాజ్‌కు, తాడివలస బిసి వసతి సంక్షేమ అధికారి పైడి శ్యామలరావు, సమగ్ర శిక్షా అభియాన్ విభాగంలో పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్ పైడి రాధాకుమారిలకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారిని సహ ఉద్యోగులు అభినందించారు.

శోభారాణికి...

శ్రీకాకుళం: నగరంతో పాటు జిల్లాలో జరుగుతున్న అనేక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతూ తనకంటూ ఓ గుర్తింపును, ప్రాధాన్యతను తెచ్చుకుంటున్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీకాకుళం హర్షవల్లి వ్యవస్థాపక అధ్యక్షులు కరణం శోభారాణి. లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీకాకుళంలో మెంబరుగా ఉంటూ వైద్య శిబిరం నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజన ప్లేట్లు బహుకరించడం, హోంగార్డులకు రెయిన్ కోట్లు అందజేయడంలోనూ అనేక సేవా కార్యక్రమాల్లోనూ శోభారాణి తన వంతు పాత్ర పోషిస్తూనే ఉన్నారు. వైద్య వృత్తిలో ఉంటూ ఉన్నత విలువలు పాటిస్తున్న వైద్యుల సేవలు గుర్తించి వారిని సన్మానించారు. దాంతో పాటు ప్రపంచ ప్లాస్టిక్ సంచుల నిర్మూలన దినోత్సవం రోజున ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం కలిగేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె చేస్తున్న సమాజహిత సేవా కార్యక్రమాలను గుర్తించి అధికారులు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజున సేవా విభాగంలో విద్యాశాఖ, ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తనను సమాజ సేవలో భాగస్వామ్యం చేసిన తన భర్త కె.ఎస్.ఎన్.వి.ప్రసాద్‌కు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు ఎమ్మెల్సీ అండ

ప్రజాశక్తి- కవిటి

కవిటి పంచాయతీ యర్రగోవిందపుట్టుగలో పురాతన మర్రిచెట్టు కూలి నష్టపోయిన కుటుంబాలను ఎమ్మెల్సీ రామారావు బుధవారం పరామర్శించారు. తహశీల్దార్ శేఖర్‌తో మాట్లాడి బాధితులకు ప్రభుత్వపరంగా న్యాయం చేయాలని సూచించారు. అనంతరం వారికి కొంత ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

ఉపకార వేతనాల పంపిణీ

సోంపేట: శ్రీశయన సంఘం ఆధ్వర్యాన ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర్ శివాజీ అన్నారు. స్థానిక సంఘం భవనంలో పలువురు విద్యార్థులకు ఉపకార వేతనాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తమ సంఘ పరిధిలోని 75 గ్రామాల్లో ఉన్న శ్రీశయన విద్య కుసుమాల్లో ఇటీవల 10వ తరగతిలో 550 పైబడి మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు, మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. వైద్యులు ఆనింగి రామకృష్ణ, తుంగాన వెంకటేశం, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తాము ఎప్పుడూ వెన్నంటే ఉంటానని అన్నారు. అనంతరం లచ్చన్న విగ్రహాన్ని సోంపేట పట్టణంలో ఏర్పాటు చేసేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. సమావేశంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు లోట్ల దీనబంధు, కొర్నాల రాము, కోశాధికారి దానయ్య, జిల్లాలోని ఏడు మండలాలకు చెందిన సంఘ నాయకులు పాల్గొన్నారు. అలాగే శ్రీశయన చైతన్య దీపిక సంస్థ, రోటరీ క్లబ్ సంయుక్తంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, యాచకులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.


విద్యార్థులతో శివాజీ

బడుగుల ఆశాజ్యోతి లచ్చన్న

ప్రజాశక్తి- పలాస

పలాస టిడిపి కార్యాలయంలో చిత్రపటానికి, మారుతి షోరూం సమీపంలో ఉన్న గౌతు లచ్చన్న విగ్రహాలకు టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు మాట్లాడుతూ గౌతు లచ్చన్న జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు. దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అన్నారు. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు నడిపిన ఉద్యమకారుడిగా, రాజకీయ నాయకుడిగా గౌతు లచ్చన్న సాగించిన ప్రయాణం ఆయన్ను మహనీయునిగా నిరబెట్టిందన్నారు. భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇలాంటి మహనీయులను తలుచుకుని ఆ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిరికట్ల విఠల్‌రావు, గాలి కృష్ణారావు, లోడగల కామేష్, పట్టణ అధ్యక్షులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్, గురిటి సూర్యనారాయణ, అంబటి కృష్ణమూర్తి, టి.రవిశంకర్, బుల్లోజు శశిభూషణరావు, నబెల్లి శ్రీను, రామకృష్ణ, సత్యం, అత్మారావు పాల్గొన్నారు. మండలంలోని కిష్టుపురంలో లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, బూరెల కృష్ణంరాజు, వంకల కూర్మారావు పాల్గొన్నారు.

కవిటి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న అని దుగానపుట్టుగ సర్పంచ్ దుగాన భద్రాచలం అన్నారు. లచ్చన్న జయంతి వేడుకలు బుధవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మందుగా లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఢిల్లీరావు, హేమారావు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


పలాస : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బాబూరావు

కవిటి : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సిబ్బంది

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

నందిగాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సెర్ప్‌లో పనిచేస్తున్న సిసిలకు, ఉద్యోగులకు 23 శాతం ఫిట్‌మెంట్ కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. వైసిపి కార్యాలయంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అధ్యక్షతన సిఎం జగన్ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎపిఎం నీలవేణి, స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, దీర్ఘాసి కృష్ణారావు, బొంగి హనుమంతరావు, తమిరి దేవేందర్, రోణంకి బాబూరావు, రోణంకి ధర్మారావు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

పొందూరు: పొందూరు మేజర్ పంచాయతీలోని కాటి చెరువు కాలనీలో ఉన్న శ్మశానవాటికను పట్టణానికి చెందిన ఆట్ల మణిభూషణరావు తమ సొంత నిధులతో శుభ్రం చేశారు. శ్మశానవాటికలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో అంత్యక్రియలు సందర్భంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్రొక్లెయినర్‌తో పిచ్చి మొక్కలను, ముళ్ల పొదలను తొలగించి శుభ్రం చేశారు. దీనిపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

సంతబొమ్మాళి: మండలంలోని సూరాడవానిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మత్స్యకార సహకార సంఘం జిల్లా డైరెక్టర్ సూరాడ జోగారావు సొంత డబ్బులతో నోట్ పుస్తకాలు, పెన్నులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం నాయకులు సూరాడ ధనరాజు, పిళ్లయంపల్ల చెంచయ్య, ప్రధానోపాధ్యాయులు మూల రవికుమార్, ఉపాధ్యాయులు దుర్గారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని బలరాంపురం ఎంపియుపి పాఠశాలలో చదువుతున్న 160 విద్యార్థులకు రూ.3 వేలు విలువ చేసే పుస్తకాలు, పక్కలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సూర్యప్రభాకరరావు, తారకేష్, ఢిల్లేష్, లక్ష్మణ్, రాజు, కాకయ్య పాల్గొన్నారు.

నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న జోగారావు

నియామక పత్రాలను అందజేస్తున్న ట్రిపుల్ ఐటి డైరెక్టర్

నైపుణ్యాధారిత విద్యపై దృష్టి

ఎచ్చెర్ల: నైపుణ్యాధారిత విద్యపై దృష్టి సారించాలని ట్రిపుల్ ఐటి డైరెక్టర్ పి.జగదీశ్వరరావు సూచించారు. మండలంలోని ఎస్ఎంపురంలో గల ట్రిపుల్ ఐటిలో పియుసి పూర్తి చేసిన విద్యార్థులకు బుధవారం నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఒఎస్‌డి సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ అసిరినాయుడు, డిఎస్‌డబ్ల్యు రవి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'మేమున్నాం' చేయూత

సోంపేట : సోంపేటకు చెందిన మేమున్నాం స్వచ్ఛంద సంస్థ సభ్యులు బుధవారం తమ స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. జలంత్రకోటకు చెందిన అభిరామ్ గౌడ్ కరోనా సమయంలో మృతి చెందాడు. అతడికి భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్న సమాచారం తెలుసుకొని అభిరాం స్నేహితులు మేమున్నాం సంస్థ సభ్యులు రూ.పది వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో టి.కృష్ణారావు, టి.మాధవరావు, పి.చంద్రశేఖర్, పి.రాము, బి.శంకర్, ఎం.తిరుపతిరావు, కె.కొండలరావు పాల్గొన్నారు.

చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోవిందరావు

చంద్రబాబును కలిసిన 'ఎంజిఆర్'

పాతపట్నం: విజన్-2047 ర్యాలీ కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు బుధవారం విశాఖపట్నం వచ్చారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ టిడిపి నాయకులు, పారిశ్రామిక వేత్త మామిడి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం చంద్రబాబుతో ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను గుర్తించాలి

పలాస : గ్రామాల్లో ప్రభుత్వ, గ్రామ కంఠ భూముల గుర్తింపు సర్వే వేగవంతం చేయాలని టెక్కలి డివిజన్ పంచాయతీ విస్తరణ అధికారి ఐ.వి.రమణ ఆదేశించారు. స్థానిక స్త్రీనిధి భవనంలో పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాల కార్యదర్శులతో, అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. అలాగే జగనన్న భూ హక్కు, భూ రక్షపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం అక్రమణ గురైతే వాటిని తొలగించాలని ఆదేశించారు. గ్రామ కంఠాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమావేశంలో విస్తరణ అధికారులు మెట్ట వైకుంఠరావు, డి.తిరుమలరావు పాల్గొన్నారు.

రెండు గంటల పాటు అంధకారం

ఆమదాలవలస : పట్టణంలో రెండు గంటలకు పైగా విద్యుత్ లేక అంధకారంగా మారడంతో ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారు. 7 గంటల ప్రాంతంలో చిరుజల్లులు కురవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అప్పటి నుంచి రెండు గంటకు పాటు సరఫరా నిలిచిపోయింది. ఈ మధ్యకాలంలో ఇటు పట్టణం, అటు గ్రామీణ ప్రాంతాలు అన్న తేడా లేకుండా విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం, ఆపై దోమల మోతతో అవస్థలు పడ్డారు. ఇదే విషయమై పట్టణ విద్యుత్ ఎఇని వివరణ కోరగా, బ్రేక్ డౌన్ అయిందని సిబ్బంది మరమ్మతులు చేపట్టామని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పోస్టర్‌ను అందజేస్తున్న వాణి, కృపారాణి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని కస్తూరిపాడులో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె ఇంటింటికీ తిరిగారు. నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ పోస్టర్లను అందజేశారు. అనంతరం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం ఎవరూ చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వాలంటీర్లకు దరఖాస్తు చేసుకుంటే పథకాలు చేరుతాయని అన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ సిఎం జగన్ అమలు చేస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ సిఎం జగన్ సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్లుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల కన్వీనర్ నూక సత్యరాజు, బలగ సూర్యారావు, రైతు భరోసా అడ్వైయిజర్ కమిటీ జిల్లా సభ్యులు కవిటి రామరాజు, సర్పంచ్‌లు గురుబెల్లి సూర్యప్రకాష్, రెడ్డి లక్ష్మణ, సనపల కృష్ణమూర్తిపాల్గొన్నారు.

'లంపీ'పై అప్రమత్తం

వ్యాధి సోకిన ఆవును పరిశీలిస్తున్న ఆనందరావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పశువులకు వ్యాపించే లంపీ స్కిన్ వ్యాధి (ముద్ద చర్మ)పై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఆనందరావు అన్నారు. పురపాలక సంఘంలోని కుద్దిరాంలో లంపీ వ్యాధి రాకుండా ముందస్తు వ్యాధి నిరోధక టీకాల ప్రక్రియను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లంపీ స్కిన్ వ్యాధి ఆవుల్లో ఎక్కువగా ప్రబలుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో పశువులకు టీకాలు వేస్తున్నామని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువుల శరీరంపై బొబ్బలతో పాటు తీవ్ర జ్వరం వస్తుందని, వెంటనే గుర్తించి చికిత్స అందించకపోతే నాలుగైదు రోజుల్లో పశువులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. లంపీ స్కిన్ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని పశు వైద్య కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని పాడి రైతులకు సూచించారు. పాడి పరిశ్రమ లాభసాటిగా ఉండాలంటే ప్రతి పశు పోషకుడు కచ్చితంగా ఈ టీకాలను వేయించుకోవాలని తెలిపారు. పురపాలక సంఘంలో ఇప్పటి వరకు 12 వార్డుల్లో 1358 పశువులకు టీకాలు వేశామని చెప్పారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

జె.మాణిక్యపురం గ్రామస్తుల ఆందోళన

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- కంచిలి

తమ గ్రామానికి వెళ్లే రహదారిని జలంత్రకోటకు చెందిన కొంతమంది వ్యక్తులు ప్రొక్లెయినర్‌తో గోతులు చేశారని, రహదారికి అడ్డంగా మట్టి దిబ్బలు వేశారని జె.మాణిక్యపురం గ్రామస్తులు వాపోయారు. ఈ మేరకు గ్రామానికి చెందిన మహిళలు, యువకులు కలిసి తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ హైమావతికి వినతిపత్రం అందజేశారు. ఎస్ఐ బాలరాజుకు ఫిర్యాదు చేశారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ వచ్చే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారని, దీనిపై అధికారులు విచారణ చేసి తమ గ్రామానికి రాకపోకలు పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదుపై స్పందించిన తహశీల్దార్ సాయంత్రం రోడ్డును పరిశీలించారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

వీధి పేర్లు మార్చాలని వినతి

సోంపేట : సోంపేట పట్టణంలోని కొన్ని వీధుల పేర్లు మార్పుకు చర్యలు తీసుకోవాలని జైభీమ్ సేన సంస్థ అధ్యక్షులు నగిరి మోహనరావు కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ బెందాళం వెంకటరమణను బుధవారం కలిసి వినతిపత్రం ఒదజేశారు. భారత ప్రభుత్వం హరిజన అనే పదాన్ని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఉన్నందున పట్టణంలోని కొన్ని వీధులకు హరిజన వీధులుగా ఉన్న పేర్లు మార్పునకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ వీధి ప్రజలతో చర్చించి వారికి ఆమోదయోగ్యమైన మరో పేరును పెట్టే విధంగా చూడాలని కోరారు.

వ్యవసాయ క్షేత్రం సందర్శన

రణస్థలం : పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ అధికారులు

రణస్థలం: మండలంలోని పల్లిపేటలో ప్రకృతి వ్యవసాయ రీజినల్ తిమెటిక్ లీడర్ ప్రకాశరావు, రీజనల్ టెక్నికల్ అధికారి హేమసుందరరావు బుధవారం క్షేత్ర సందర్శన చేశారు. ఈ క్షేత్ర సందర్శనలో కేడర్ కాంపాక్ట్ బ్లాక్, ఎస్టు ఎస్.కాంపాక్ట్ బ్లాక్, యూనివర్సల్ కాంపాక్ట్ బ్లాక్‌ను పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా 20 మంది రైతుల 22 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గట్లపై కంది, బంతి, కూరగాయలు, పక్షి స్థావరాలు, పసుపు తెలుపు పల్లాలు, లింగాకర్షణ బుట్టలు, లైయిన్ షోయింగ్, సాధారణ వరిలో కాలి బాటలను పరిశీలించారు. రైతుల పొలాల్లో అజోల్లా వేయించారు. ప్రకృతి వ్యవసాయ విధానాల కోసం రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆచరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు అవగాహన కల్పించాఉ. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కంబపు కృష్ణ, యూనిట్ ఇన్‌ఛార్జి కొయ్యల రాంబాబు, ప్రకృతి వ్యవసాయ గ్రామ కార్యకర్తలు అలుగుబిల్లి ప్రమీల, పెంటిమాని సత్యనారాయణ, సంతోష్‌కుమారి, గులివెందుల సురేష్, భారతి పాల్గొన్నారు.

లావేరు : రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రకాశరావు, హేమసుందరరావు అన్నారు. మండలంలోని కొత్తకుంకంలో మొక్కజొన్న పంటలో పేస్ట్ సర్వే లెన్స్ పంటపై నిఘాలో భాగంగా మండలంలో పర్యటించి తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయంలో చేసే పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.

సన్మానిస్తున్న ఎంపిపి గోపి

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి- జలుమూరు

రెవెన్యూ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన తహశీల్దార్ బి.సత్యం మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వాన గోపి ఆధ్వర్యాన వైసిపి నాయకులు, అధికారులు తహశీల్దార్‌కు బుధవారం దుశ్శాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఉత్తమ సేవా పురస్కారం అందుకొని జలుమూరు మండలాన్ని జిల్లాలో ఒక గుర్తింపు కలిగిన మండలంగా తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు, దాసు మన్మథరావు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు బుక్క లక్ష్మణరావు, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్మోహనరావు, ఎంఇఒ బమ్మిడి మాధవరావు, ఎంఇఒ-2 ప్రసాదరావు, డిటి పి.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న డాక్టర్ లక్ష్మీతులసి

'ఫ్యామిలీ డాక్టర్ శిబిరం' పరిశీలన

ప్రజాశక్తి- జలుమూరు

మండలంలోని ఊరిగలపాడులో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం వైద్య శిబిరాన్ని జిల్లా నోడల్ అధికారి, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మీతులసి బుధవారం పరిశీలించారు. ఎన్ని రకాల సేవలు అందుతున్నాయి, మందులు ఉచితంగా తీసుకుంటున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఉచిత సేవలతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ 24 గంటలు సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుతాస్పత్రుల్లో ప్రసవం చేసుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జలుమూరు పిహెచ్‌సి వైద్యాధికారి చల్ల వంశీకృష్ణ, డిపిఎంఒ వాన సురేష్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తం

సంతబొమ్మాళి: వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పీస అవని అన్నారు. మండలంలోని బోరుభద్ర సచివాలయ-2 పరిధిలోని కారిపేటలో బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన ఫ్యామిలీ ఫిజిషన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రోగుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దోమలు ఎక్కువగా ఉంటాయని, రోగాల బారిన పడకుండా పరిసరాలు శుభ్రం చేసుకోవాలని తెలియజేశారు. ఎవరికి ఏ సమయంలో ఆరోగ్య పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.జ్యోతి, ఎఎన్‌ఎం అప్పలనర్సమ్మ, ఆశా కార్యకర్త లక్ష్మీబాయ్, జ్యోతి, 104 సిబ్బంది కోట రమణ, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

రోగితో మాట్లాడుతున్న డాక్టర్ అవని